మాయులే సాహిత్య వేదిక
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ
epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త



: fb.com/vaartha Digital

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
23-10-2025,గురువారం

# రైతులకు కేంద్ర ప్రభుత్వం గుడ్‌న్యూస్

## అకౌంట్లోకి డబ్బులు జమ




.లక్షలాది మంది రైతుల ఖాతాల్లోకి డబ్బు జమ అయింది.

.ఈ పథకం కోసం నమోదు చేసుకున్నారని, రూ.1.5 లక్షల కోట్లకు పైగా పంపిణీ చేశారని కేంద్ర ప్రభుత్వంత తెలిపింది.

.బ్యాంకు ఖాతాలుమీరు ఖాతాలోకి వెళ్ళండి, దీనికి ఆధార్ లింక్ చేయడం అవసరం.

.110 మిలియన్లకు పైగా రైతులు ఈ పథకం కోసం నమోదు చేసుకున్నారు.

**న్యూఢిల్లీ,అక్టోబర్23:**ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన డబ్బుల కోసం ఎదురుచూస్తున్న రైతులకు కేంద్ర ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. 21వ విడత డబ్బులు రైతుల అకౌంట్లో దీపావళికి జమ అవుతాయని ఆశించినా అది జరగలేదు. అయితే 21వ విడత డబ్బులు ఎప్పుడు రిలీజ్ అవుతాయనే దానిపై ఒక క్లారిటీ వచ్చింది. ఈ పథకం 2019 నుండి అమలులో ఉంది. ఇప్పటికే లక్షలాది మంది రైతుల ఖాతాల్లోకి డబ్బు జమ అయింది. త్వరలో అధికారిక తేదీ ప్రకటన మొదట చెల్లింపు తేదీకి సంబంధించి, ప్రభుత్వం ఇంకా అధికారిక తేదీని ప్రకటించలేదు, కానీ ఫైనాన్షియల్ ఎక్స్‌ప్రెస్‌లో వచ్చిన నివేదిక ప్రకారం. పీఎం కిసాన్ 21వ విడత నవంబర్ మొదటి వారంలో వచ్చే అవకాశం ఉంది. వ్యవసాయ మంత్రిత్వ శాఖ రైతులు తమ రిజిస్ట్రేషన్‌ను త్వరగా తనిఖీ చేసుకోవాలని హెచ్చరిక జారీ చేసింది. ఎందుకంటే ఆలస్యం వల్ల వారి పేర్లు తొలగించబడే అవకాశం ఉంది. ఈ డబ్బును ప్రత్యక్ష ప్రయోజన బదిలీ ద్వారా రైతులకు బదిలీ చేస్తారు. బ్యాంకు ఖాతాలుమీరు ఖాతాలోకి వెళ్ళండి, దీనికి ఆధార్ లింక్ చేయడం అవసరం. 2 హెక్టార్ల వరకు భూమి కలిగి ఉన్న సన్నకారు రైతులకు మాత్రమే ఈ పథకం నియమాలు ఈ డబ్బు 2హెక్టార్ల వరకు భూమి కలిగి ఉన్న చిన్న, సన్నకారు రైతులకు మాత్రమే అని స్పష్టంగా చెబుతున్నాయి. మీరు దీని కంటే ఎక్కువ భూమిని కలిగి ఉంటే, మీరు అర్హులు కాదు. ఇంకా కొన్ని వర్గాల వ్యక్తులు మినహాయించబడ్డారు. ఉదాహరణకు మీరు లేదా మీ కుటుంబ సభ్యుడు కేంద్ర లేదా రాష్ట్ర ప్రభుత్వ అధికారి వంటి ప్రభుత్వ ఉద్యోగంలో ఉంటే, మీకు వాయిదా అందదు. పెన్షన్ పొందుతున్న పదవీ విరమణ చేసిన ప్రభుత్వఉద్యోగులు కూడా మినహాయించబడ్డారు. హెల్ప్‌లైన్ నంబర్ కు కాల్ ఇలా మొత్తం ఫిల్టర్ తర్వాత ఇప్పటివరకు 110 మిలియన్లకు పైగా రైతులు ఈ పథకం కోసం నమోదు చేసుకున్నారని, రూ.1.5 లక్షల కోట్లకు పైగా పంపిణీ చేశారని కేంద్ర ప్రభుత్వంత తెలిపింది. అయితే కొంతమంది రైతులపేర్లు తొలగించినట్లు ఫిర్యాదులుఉన్నాయి, ముఖ్యంగా ఆధార్ లేదా బ్యాంక్ వివరాలు సరిపోలకపోవడం వల్ల వారిపేర్లు మిస్ అయినట్లు సమాచారం. అందుకే రైతులుని సందర్శించడం ద్వారా మీ స్థితిని తనిఖీ చేయడం మంచిది. మీ ఆధార్ లేదా మొబైల్ నంబర్‌ను అప్‌డేట్ చేయడానికి మీకు ఏవైనా సమస్యలు ఎదురైతే, హెల్ప్‌లైన్ నంబర్ 155261.



# ఎ.పి లో భారీ వర్షాలతో అధికారుల అలర్ట్

**విజయవాడ,అక్టోబర్23:**దక్షిణ కోస్తా తీరం వెంబడి గంటకు 35 నుంచి 55 కి.మీ. వేగంతో బలమైన ఈదురుగాలులు వీస్తాయి. సముద్రం అల్లకల్లోలంగా మారుతుంది కాబట్టి, మత్స్యకారులు వచ్చే శనివారం వరకు వేటకు వెళ్లవద్దు అని అధికారులు హెచ్చరించారు. ప్రభావిత జిల్లాల యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. ప్రజలు సహాయం కోసం విపత్తుల నిర్వహణ సంస్థ కంట్రోల్ రూమ్ నంబర్లను సంప్రదించవచ్చు. కాబట్టి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు కోరుతున్నారు. ఏపిలోని పలు జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. చిత్తూరు, ప్రకాశం, బాపట్ల తదితర జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో పలు ప్రాంతాలు జలమయం అయ్యాయి. చిత్తూరు జిల్లా పలమనేరు ప్రాంతంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు జనజీవనం తీవ్ర ఇబ్బంది పడుతున్నది. లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమైనవి. కౌండిన్య నదిలో జల ప్రవాహం ఎక్కువగా ఉన్నది కావున ప్రజలు నీటి ప్రవాహం వద్ద జాగ్రత్తగా ఉండాలన్నారు. ఎడతెరపి లేని వర్షాల వలన మనుషులే కాక జంతువులు కూడా తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయి. బుధవారం ఉదయం పలమనేరు మున్సిపల్ కమిషనర్ లోతట్టు ప్రాంతాలైన పలమనేరు పెద్ద చెరువు ఎద్దుల చెరువు ముంపు ప్రాంతాలను పరిశీలించి ఆయా ఏరియా వార్డు సెక్రటేరియలకు సహాయక చర్యల నిమిత్తం ఆదేశాలు జారీ చేశారు. ఏపిలోని >>2

## ఈరోజు బంగారం ధర: వివిధ కేరట్ల తేడాలు మరియు సరైనది ఎంచుకోవడం ఎలా



**న్యూఢిల్లీ, అక్టోబర్23:** బంగారం ధరలు గత కొద్దిరోజులుగా గణనీయంగా పడిపోయాయి అతిఎత్తైన స్థాయి నుండి 6కంటేఎక్కువతగ్గాయి. ఈభారీ పడిపోవడం బంగారం కొనుగోలు చేయాలనుకునే వినియోగదారులకు సరైన అవకాశం అవుతుంది. అయితే బంగారం(23/10/25) కొనుగోలు చేయడానికి ముందు కేరట్" అనే పదం అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం. 24 క్యారెట్ అంటే పెట్టుబడికి సరైనది, 22 క్యారెట్ అంటే ఆభరణాల కోసం బలమైనది, 18 క్యారెట్ అంటే తక్కువ ఖర్చుతో అందమైన ఆభరణాల కోసం అనుకూలం. అంత ర్జాతీయ మార్కెట్‌లో భారీ పతనంగత సోమవారం రికార్డు స్థాయి ధర 1,32,294 నుంచి దేశీయ మార్కెట్‌లో 1,28,000కి పడిపోయింది సుమారు 4,000 తగ్గుదల. అంతర్జాతీయంగా కూడా బంగారం ధరలు 5 కంటే ఎక్కువ పడ్డాయి, ఇది ఆగస్టు 2020 తర్వాత జరిగిన అతి పెద్ద పతనం. 24 క్యారెట్ బంగారం (24):ఇది దాదాపు 99.9 శుద్ధమైన బంగారం. పెట్టుబడి కోసంఇదిఉత్తమమైనది, కానీ ఇదిచాలా మృదువుగా ఉంటుంది కాబట్టి ఆభరణాలుగా ధరించడం అంతగా అనుకూలం కాదు. 22 క్యారెట్ బంగారం (22):ఇది సుమారు 91.7శుద్ధమైన బంగారం. భారతదేశంలో >>2

# సైన్స్,ఆవిష్కరణలకు కేంద్రం హైదరాబాద్



**హైదరాబాద్, అక్టోబర్23:** పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ కాలం నుంచి హైదరాబాద్ సైన్స్, ఆవిష్కరణలకు కేంద్రంగా విరాజిల్లుతోందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. బుధవారం జేఆర్‌సీ కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహించిన బయోఇన్‌స్పైర్ ఫ్రాంటియర్స్ 2025 ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ స్పేస్ ఎకానమీ, బయోమిమిక్రీ అండ్ ఎక్స్‌ట్రా టెరెస్ట్రియల్ రిసోర్స్ సదస్సులో ముఖ్య అతిథిగా ఆయన ప్రసంగించారు. ప్రపంచ స్థాయి వ్యవస్థల రూపకల్పనకు తెలంగాణ కేంద్రంగా నిలిచిందని అన్నారు. ప్రపంచ స్థాయి పరిశోధన సంస్థలు, పెట్టుబడిదారులు, ఆవిష్కర్తలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున ఆహ్వానం పలుకుతున్నామని తెలిపారు. హైదరాబాద్ సైన్స్ డీఎన్‌ఏ, స్టార్టప్‌ల విజయం హైదరాబాద్ నగరానికి ప్రపంచనలు మూలల నుంచి విచ్చేసిన శాస్త్రవేత్తలు, పరిశ్రమ నాయకులు, ఆవిష్కర్తలకు ఆయన స్వాగతం పలికారు. శాస్త్ర సున్నితత్వం, కల్పనాత్మకత, కవిత్వం కలసిన ఈ నగరం ఎప్పుడూ సృజనాత్మకతకు నిలయంగా నిలిచిందన్నారు. దశాబ్దాల ప్రజా పెట్టుబడి, శాస్త్రీయ స్ఫూర్తి కలయికతో రూపుదిద్దుకున్న ఈ పరిసర వ్యవస్థే హైదరాబాద్‌కు ప్రత్యేకమైన సైన్స్ డీఎన్‌ఏని ఇచ్చిందన్నారు. నేటి యువ ఆవిష్కర్తలు కొత్త ఉత్సాహంతో ఈ వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్తున్నారని డిప్యూటీ సీఎం ఆనందం వ్యక్తం చేశారు. స్కైరూట్ ఏరోస్పేస్ ఇక్కడే జన్మించి, ప్రైవేట్ రంగం ద్వారా రాకెట్ ప్రయోగాలు సాధ్యమని నిరూపించిందన్నారు. ధ్రువ స్పేస్ వంటి సంస్థలు ఉపగ్రహ రూపకల్పన నుండి తయారీ వరకు సంపూర్ణ పరిష్కారాలను చూపుతూ, మనం ప్రపంచ స్థాయి వ్యవస్థలను మనరాష్ట్రంలోనే రూపొందించగలమని చూపిస్తున్నాయని తెలిపారు. సాంకేతిక ఎకోసిస్టమ్, ప్రభుత్వ నిబద్ధత తెలంగాణలోని సాంకేతిక ఎకోసిస్టమ్ఐటీ, లైఫ్‌సైన్సెస్, ఎలక్ట్రానిక్స్, రక్షణ, ఇప్పుడు అంతరిక్ష సాంకేతికతలో ప్రపంచనాయకులకు ఆతిథ్యం ఇస్తోంది. సీఎంరేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం ప్రపంచ స్థాయి మౌలిక వసతుల కల్పనకు కట్టుబడి ఉందని భట్టి విక్రమార్క అన్నారు. సమావేశంలో ట్రాన్స్‌సీఎండీ కృష్ణభాస్కర్, జీఈఓపీఏటీ సీఈవోఎం. అబ్బాస్, ఇతరప్రముఖులుపాల్గొన్నారు.

# మేడ్చల్ ఘటనపై బండి సంజయ్ ఫైర్



**హైదరాబాద్, అక్టోబర్ 23:**గోరక్షాదళ్ సభ్యుడు సోనూ సింగ్పై జరిగిన దాడిని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ తీవ్రంగా ఖండించారు. ఈ ఘటనపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేస్తూ, రాష్ట్రంలో చట్టం, శాంతి భద్రత పరిస్థితులు దెబ్బతిన్నాయని ఆరోపించారు. ఎంఐఎం రౌడీలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఆశ్రయం ఇస్తే ఇలాంటి దాడులు మరింత పెరుగుతాయి. గోభక్తులపై దాడి చేయడం అంటే హిందూ భావజాలాన్ని అవమానించడం అని బండిసంజయ్‌పేర్కొన్నారు. గోరక్షకుల సేవ పట్ల ప్రజలకు గౌరవం ఉండాలని, వారిపై దాడి చేయడం సమాజానికి హానికరమని ఆయన స్పష్టం చేశారు. బండి సంజయ్ మాట్లాడుతూ, "గోభక్తులపై దాడులకు పాల్పడే సంఘ విద్రోహ శక్తులు తగిన శిక్షలు తప్పించుకోలేవు. ఇలాంటి ఘటనలను సహించబోమని, న్యాయం సాధించే వరకు పోరాటం కొనసాగిస్తాం అని హెచ్చరించారు. ఆయన ఇంకా పేర్కొంటూ, ప్రభుత్వంరాజకీయ ప్రయోజనాల కోసం మతరంగంలో విభేదాలను రెచ్చగొట్టకూడదని హితవు పలికారు. రాష్ట్రంలో ప్రజలు శాంతి, సౌహార్దంతో జీవించాలంటే ప్రభుత్వం అన్ని వర్గాలను సమానంగా చూడాలని వ్యాఖ్యలు మరోవైపు, ఈ ఘటనను >>2



## వసతిగృహాలలో పిల్లల భద్రతపై జిల్లా కలెక్టర్ హెచ్చరిక


**తూర్పుగోదావరిజిల్లా, అక్టోబర్23:** జిల్లాలోని ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలలో పిల్లల సంరక్షణ, భద్రత విషయంలో పూర్తి అప్రమత్తత పాటించాలంటూ జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి బుధవారం ఒక ప్రకటనలో స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఇటీవల నగరంలోని ఒక వసతి గృహంలో చోటుచేసుకున్న ఘటన నేపథ్యంలో, బాధ్యులపై తక్షణచర్యలు తీసుకోవడంజరిగిందని కలెక్టర్ తెలిపారు. ఈ ఘటనపై కెఆర్ఆర్సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ నేతృత్వంలో సమగ్ర విచారణ చేపట్టగా, విచారణలో హాస్టల్ సంక్షేమ అధికారి ఉమాదేవి విధుల్లో నిరక్ష ప్రదర్శించినట్లు నిర్ధారణ కావడంతో, ఆమెను తక్షణం విధుల నుంచి సస్పెండ్ చేస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. సంక్షేమ వసతి గృహాల పిల్లల >>2

# ఇందిరమ్మ ఇల్లు కొత్త నిబంధనలు




**హైదరాబాద్, అక్టోబర్23:**తెలంగాణ ప్రభుత్వం కొత్తపద్ధతిలో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి అనుమతులు ఇచ్చింది. 60 చదరపు గజాల కంటే తక్కువ స్థలంలో కూడా ఇప్పుడు జీ+1 స్థాయి ఇల్లు నిర్మించుకోవచ్చు. ప్రభుత్వం తెలిపినవివరాల ప్రకారం, ఇల్లు కనీసంగా రెండు గదులు, ఒకకిచెన్, మరియు బాత్రూమ్ కలిగి ఉండాలి. చెల్లింపుల విధానం మరియు విడతలు ఇప్పటి విధానంలో భవనం నిర్మాణానికి మూడు విడతల్లో ఫీజులు చెల్లించాల్సి ఉంటుంది. గ్రౌండ్ ఫ్లోర్ నిర్మాణానికి రెండు విడతల్లో రూ.1 లక్ష చెల్లించాల్సి ఉంటుంది. ఫస్ట్ ఫ్లోర్ నిర్మాణం కోసం ఒకసారి రూ.2 లక్షలు చెల్లించాల్సి ఉంటుంది. చివరి విడతగా మరో రూ.1లక్ష చెల్లించి నిర్మాణాన్ని పూర్తి చేయవచ్చు. ఈ విధానం ద్వారా ప్రభుత్వ ఆర్థిక భారం తగ్గుతుంది. ఈ నిబంధనతో పట్టణ ప్రాంతాలలో ఇందిరమ్మ ఇళ్ళు నిర్మించుకోవడం మరింత వెసులుబాటు అవుతుంది. చిన్న స్థలంలో ఉన్నవారు కూడా రెండు అంతస్థుల ఇల్లు కుదిర్చుకోవడానికి అవకాశం పొందుతారు.

# కూటమి పాలనలో ప్రజల్లో సంతృప్తి



**విజయవాడ, అక్టోబర్23:**రాష్ట్రంలో ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలు, సేవలపై రాష్ట్ర ప్రజల్లో 75 శాతం మందికి పైగా సంతృప్తిని వ్యక్తం చేసినట్లు ఆర్టీజీఎస్ ద్వారా నిర్వహిస్తున్న సర్వేలో వెల్లడైనట్లు రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా ఆర్టీజీ ఎస్ద్వారా ప్రజలనాడి, ప్రభుత్వసేవలు, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్న తీరుపై ఎప్పటికప్పుడు సర్వేనిర్వహించడం జరుగుచున్నదని తెలిపారు. మిగిలిన 25శాతం అసంతృప్తికి కారణాలు తెలుసుకుని దిద్దుబాటు చర్యలు చేపట్టనున్నా మని, నూటికి నూరు శాతం కూటమి పాలనపై ప్రజల్లో సంతృప్తి స్థాయిని సాధించడమే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారని మంత్రి తెలిపారు. రాష్ట్ర సచివాలయం ప్రచార విభాగంలో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ ఆర్టీజీఎస్ పనితీరుపై సీఎం నారా చంద్రబాబు నాయుడు నిర్వహించిన సమీక్షలో ప్రజల సంతృప్త స్థాయి 75 శాతంకు పైగా ఉండటం తెలుసుకుని హర్షం వ్యక్తం చేశారన్నారు. అయితే నూటికి నూరు శాతం సంతృప్త స్థాయి చేరేవరకు కృషిచేయాలని ఆయాశాఖాధిపతులను ఆదేశించారని మంత్రితెలిపారు. ప్రజల అసంతృప్తికికారణాలు తెలుసుకుని పనితీరు మెరుగుపర్చుకోవాలని సూచించడం జరిగిందన్నారు. మిగిలినఅసంతృప్తికి కారణాలు అధికారుల వైఫల్యమా, ప్రజాప్రతినిధుల వైఫల్యమా తెలుసుకుని దిద్దుబాటు చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారని మంత్రి పార్థసారథి తెలిపారు. విద్యుత్ వినియోగంలో లోఓల్టేజీ, విద్యుత్ కోతలు లేకుండాచూసుకోవాలని సీఎం ఆదేశించారన్నారు. నూటికి నూరు శాతం సంతృప్తి లక్ష్యంగా సీఎం చంద్రబాబు సబ్ స్టేషన్ ఒక యూనిట్గా తీసుకుని సర్వే నిర్వహించడం జరిగిందన్నారు. రాష్ట్రాభివృద్ధికి కూటమి ప్రభుత్వం అహర్నిశలు కృషిచేస్తున్నదని, ప్రభుత్వం ఏర్పడి కేవలం ఏడాదిన్నర కాలంలోనే దాదాపు రూ.7.65లక్షల కోట్ల పైబడి పెట్టుబడులు రాష్ట్రానికి రావడం జరిగిందని, తద్వారా 182 ప్రాజక్టుల్లో 7.21 లక్షల ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగిందన్నారు. ఉచిత ఇసుక పాలసీ వల్ల ప్రభుత్వానికి వేల కోట్ల ఆదాయం రాకపోయినా త్యాగం చేసి మరీ ఉచిత ఇసుక అందిస్తున్నామన్నారు. అలాగే హౌసింగ్లో ఏవిషయంలో ప్రజలు అసంతృప్తిగా ఉన్నారో తెలుసుకుని ఆయా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం దృష్టి సారించిందని, హౌసింగ్ బిల్లులు త్వరలో చెల్లించనున్నామన్నారు. వాట్సప్ గవర్నెన్స్ లో భాగంగా 741 సర్వీస్లు అందుబాటులోకి మన >>2



# తిరుమలను ముంచెత్తిన వాన

**తిరుమల, అక్టోబర్23:**వరుసగా నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు తిరుమల కొండ జలమయంగా మారింది. మంగళ, బుధవారాల్లో రెండురోజులు సుమారు ఏడు సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. ప్రధాన తాగునీటి జలాశయాలు గోగర్భమ్, పాపవినాశనం, ఆకాశగంగ, కుమారధార, పసుపుధార తీర్థాల డ్యామ్లకు మోస్తరుగా వరద నీరు చేరింది. ప్రస్తుతం ఉన్న జలాశయాల్లో నీటి నిల్వలతో 2026 మార్చి నెలాఖరు వరకు తాగునీటి సమస్య తీరిందని టిటిడి వర్గాలు తెలిపాయి. బంగాళాఖాతంలో అల్పపీడనం ప్రభావంతో గత నాలుగు రోజులుగా విడవకుండా భారీ వర్షాలు కురుస్తున్నాయి. గోగర్భమ్ డ్యామ్, ఆకాశగంగ జలాశయాలకు వరదనీరు చేరడంతో నిల్వలు పెరిగాయి. తిరుమలలో తాగునీటి జలాశయమైన గోగర్భండ్యామ్ పూర్తిస్థాయి నీటిమట్టం 2,894 అడుగులు కాగా 80శాతం నీటిమట్టం చేరింది. పాపవినాశనం 697.14 అడుగులు కాగా 63శాతం నీరుచేరింది. ఆకాశగంగ జలాశయం 685 లక్షల గ్యాలన్లు నీటి సామర్థ్యం ఉండగా వరదనీటితో 60శాతం మట్టం చేరింది. ఇక తిరుమలలో రెండు ప్రధాన పెద్ద జలాశయాలు కుమారధార, పసుపుధార తీర్థాలు. యాల్లో పసుపుధార 2,833 లక్షల గ్యాలన్లనీటి సామర్థ్యం, కుమారధారతీర్థం 4,258 లక్షల గ్యాలన్లు నీటి సామర్థ్యం కాగా 50శాతం మాత్రమే నీరు చేరింది. ఇదివరకు అడపాదడపా వర్షాలు వచ్చినా జలాశయాలకు పెద్దగా నీరు చేరలేదు. గత రెండురోజులుగా తుఫాన్తో కురిసిన వర్షాలకువరదనీరు చేరడంతో తాగునీటి సమస్యకు ఇబ్బందులు తొలగినట్లేనని టిటిడి నీటివిభాగం తెలిపింది. ఈ వరదనీరు కొండల్లోంచి తిరుపతి మాల్వాడిగుండం, >>2

## ఈరోజు బంగారం ధర

>> ఇది అత్యంత ప్రాచుర్యం పొందినది, ముఖ్యంగా పెళ్లిళ్లు మరియు పండగల కోసం ఆభరణాల తయారీలో. 18 క్యారెట్ బంగారం (18): ఇది సుమారు 75 బంగారం మరియు 25 ఇతర లోహాలతో ఉంటుంది. దీని బలం ఎక్కువగా ఉండి, ధర కూడా తక్కువగా ఉంటుంది. 14 మరియు10 బంగారం: ఇవి తక్కువ శుద్ధత గలవి కానీ బలంగా ఉంటాయి. రోజువారీ వాడుకకు ఇవి చాలా అనువైనవి. ఎలా గుర్తించాలి–హాల్‌మార్క్, రంగు, బరువు బంగారం ఆభరణం మీద హాల్‌మార్క్ (999,916,750 వంటి సంఖ్యలు) తప్పనిసరిగా చూడాలి. 24రీ బంగారం ఎక్కువ పసుపు రంగుతో మెరిసిపోతుంది, కానీ మృదువుగా ఉంటుంది. 22 మరియు 18 మాత్రం బలంగా ఉంటాయి.

## మేడ్చల్ ఘటనపై బండి సంజయ్ ఫైర్

>> వ్యతిరేకిస్తూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు ఇవాళ డీజీపీ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టనున్నట్లు ప్రకటించారు. పార్టీ నేతలు, గోరక్షాదళ్ సభ్యులు పెద్ద సంఖ్యలో ఈ ఆందోళనలో పాల్గొననున్నారని తెలిపారు. ఈ నిరసన ద్వారా ప్రభుత్వం గోభక్తుల భద్రత పట్ల నిర్లక్ష్యం చూపుతోందని ప్రశ్నించనున్నారు. ఈ ఘటనను రాష్ట్రవ్యాప్తంగా బీజేపీ ప్రధాన రాజకీయ అంశంగా తీసుకుని, మత సామరస్యాన్ని కాపాడే దిశగా పార్టీ నేతలు కదలికలు ప్రారంభించినట్లు తెలుస్తోంది.

## ఎ.పి లో భారీ వర్షాలతో అధికారుల అలర్ట్

>> రాష్ట్రంలో కొనసాగుతున్నవర్షాలు, పిడుగుపాటు ఇద్దరు మహిళలు మృతినైరుతి బంగాళాఖాతంలో అల్పపీడనంతమిళనాడు తీరం నుంచి వాయవ్యదిశగా కదిలిఅదే ప్రాంతంలో కొనసాగుతోంది. వాయువ్య దిశగా రాబోయే 12 గంటల్లో నైరుతి, పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో వాయుగుండంగా బలపడే అవకాశం ఉంది. తదుపరి 12 గంటల్లో ఉత్తర తమిళనాడు, పుదుచ్చేరి, దక్షిణ ఆంధ్ర కోస్తా తీరాల మీదుగా కదిలే అవకాశం ఉంది. దక్షిణ కోస్తాలో చాలా చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉంది. రాష్ట్రంలో తీవ్ర అల్పపీడనం నేపథ్యంలో రాయలసీమ లోని అనంతపురం, కర్నూలు, కడప, చిత్తూరు జిల్లాలకు వాతావరణ శాఖ అధికారులు ఫ్లాష్ ఫ్లడ్ అలర్ట్ జారీ చేశారు. మరోవైపు కోస్తాలోని కృష్ణా, గుంటూరు, ప్రకాశం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలకు ఫ్లాష్ ఫ్లడ్ అలర్ట్ జారీ చేశారు. ఆయా జిల్లాల్లో ఆకస్మిక వరదలు సంభవించే అవకాశం ఉందనిచెప్పారు. తీవ్ర అల్పపీడనం వాయుగుండంగా మారే అవకాశం ఉందని అధికారులు పేర్కొన్నారు.

## కూటమి పాలనలో ప్రజల్లో సంతృప్తి

>> రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిందని, కాని ప్రజలు ఆశించినంత స్థాయిలో సద్వినియోగం చేసుకోవడం లేదని సీఎం చంద్రబాబు సమీక్షలో గుర్తించారన్నారు. ఈ సేవలను యూజర్ ఫ్రెండ్లీగా రూపొందించడానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. వర్షాకాలంలో పిడుగులు పడే ప్రాంతాలు, భారీ వర్షాలపై ప్రజలను అప్రమత్తం చేసే మెసేజ్లు ప్రజలకు చేరవేయడంలో ముందున్నామన్నారు. తుఫాన్ ప్రభావంకు గురయ్యే ప్రాంతాలను సైతంఖచ్చితత్వంతో కూడిన సమాచారం అందిస్తున్నామన్నారు. సాంకేతికతను సద్వినియోగం చేసుకోవడంతో పాటు ప్రజలకు ఆ సేవలు ఉపయోగపడేలా రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు. డ్రోన్ పాలసీతో వ్యవసాయ రంగానికి ఊపిరి డ్రోన్ పాలసీ రూపొందించిన తర్వాత రాష్ట్రంలో 2,10,047 గంటలకు పైగా డ్రోన్లను వినియోగించడం జరిగిందన్నారు. ప్రభుత్వ సేవలకు 64,759 గంటలు, ప్రైవేట్ గా 1,45,288 గంటలు వినియోగించడం జరిగిందన్నారు. అలాగే వంట పోలాలకు పురుగు మందులు పిచికారి చేయడానికి లక్షన్నర కు పైగా గంటలు వినియోగించినట్లు వివరించారు. డ్రోన్ల ద్వారా పురుగు మందులు పిచికారి చేయడం వలన ఎంత మేర ప్రయోజనం చేకూరిందన్న అంశంపై గణన జరుగుతుందన్నారు. డ్రోన్ల వినియోగం మరింత పెరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కర్నూల్లో తయారైన డ్రోన్లు ఆపరేషన్ సిందూర్ వినియోగించామని, వాటి పనితీరు భేష్ అని సాక్షాత్తు ప్రధాని మోడీ మెచ్చుకున్న విషయం ఈ సందర్భంగా గుర్తుచేశారు. పక్కా ఇళ్లు మంజూరు చేయాలని ప్రజల నుంచి వస్తున్న విజ్ఞప్తుల నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అర్బన్ ప్రాంతాల్లో 50 వేల ఇళ్లను ఇప్పటికే మంజూరు చేయడం జరిగిందని, మరిన్ని దరఖాస్తులు వస్తే ఇంకా మంజూరు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. గృహాలు లేనివారు నవంబర్ 5 లోపు అర్బన్ హౌసింగ్కు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని మంత్రి పార్థసారథి కోరారు.

## తిరుమలను ముంచెత్తిన వాన

>> కపిలతీర్థం జలాశయాల్లోకి ప్రవహిస్తోంది. తిరుమలకు ఇప్పుడున్న పరిస్థితుల్లో రోజూ లక్షమంది వరకు భక్తులు వస్తున్నారు. నీటి వినియోగంకూడా పెరిగింది. ప్రతిరోజూ కొండపై 43 లక్షల గ్యాలన్ల నీరు వినియోగిస్తున్నారు. ఇందులో 18 లక్షల గ్యాలన్ల నీరు తిరుమలలోని ఐదు ప్రధాన జలాశయాలు వరదనీటిలో తిరుమల ఆలయం పరిసరాలు గోగర్భమ్, ఆకాశగంగ, పాపవినాశనమ్, కుమారధార, పసుపు ధార తీర్థాల డ్యామ్ల నుండి వాడుకుంటున్నారు. ఇప్పుడు తాజా పరిస్థితులతో జలాశయాల్లో నీరు 180 రోజులు వరకు అవసరాలకు సరిపోతుందనే అంచనా. బంగాళాఖాతంలో అల్పపీడనంతో తిరుమలలో భారీగా వర్షాలు కురుస్తున్నాయి. బుధవారం మధ్యాహ్నం వరకు విడవకుండా కురిసిన జోరువానలకు జలమయంగా మారింది. ఆలయం ముందుభాగం, పరిసరాలు, మాఢవీధుల్లో వరదనీరు ప్రవహించింది. వర్షాలతో వాతావరణం పూర్తిగా మారడంతో విపరీతమైన చలిగాలులు వీస్తున్నాయి.

## వసతిగృహాలలో పిల్లల భద్రతపై జిల్లా కలెక్టర్ హెచ్చరిక

>> భద్రత, రక్షణ అంశాల్లో ఎవరైనా నిర్లక్ష్యంగా వ్యవహరించినా, కఠినచర్యలు తప్పవు అని హెచ్చరించారు. ప్రతి వార్డెన్ భద్రతా బాధ్యతను నెరవేర్చాలని కలెక్టర్ హెచ్చరిక ప్రతి వసతి గృహ వార్డెన్ తమ పరిధిలోని పిల్లల సంరక్షణలో సంపూర్ణ బాధ్యత వహించాలని, అప్రమత్తతతో వ్యవహరించాలని, భద్రత పరమైన చర్యలు పాటించాలి, అని కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. వసతి గృహాల నుండి పిల్లలను పంపించే ముందు, వారి బంధువుల వివరాలు, గుర్తింపు ఆధారాలు పూర్తిగా నమోదు చేయడం తప్పనిసరి అని ఆమె స్పష్టం చేశారు. భద్రతా చర్యలు పాటించడంలో ఏ చిన్న లోపమూ చోటు చేసుకోరాదని కలెక్టర్ సూచించారు. జిల్లాలోని సంబంధిత అధికారులు, సిబ్బంది ఈ సూచనలను కచ్చితంగా అమలు చేయాలని, వసతి గృహాల్లో పిల్లల భద్రతకు సంబంధించి పర్యవేక్షణను మరింత బలోపేతం చేయాలని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి ఆదేశించారు.

## ఒంటరిగా ఉన్న మహిళా ఇంట్లోకి జొరబడి అత్యాచారం



**బెంగళూరు, అక్టోబర్23:** కర్ణాటక రాజధాని బెంగళూరులో దారుణ ఘటన చోటుచేసుకుంది. ఓ ఇంట్లోకి చొరబడిన ఐదుగురు దుండగులు, పశ్చిమ బెంగాల్‌కు చెందిన ఒక మహిళపై సామూహిక అత్యాచారానికి పాల్పడి, నగదు మరియు మొబైల్ ఫోన్లను దోచుకెళ్లారు. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు ఇప్పటికే ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. ఘటన వివరాలు, బాధితురాలి పరిస్థితి బెంగళూరు రూరల్ జిల్లా పరిధిలోని గంగొండనహళ్లిలో మంగళవారం రాత్రి 9:15 గంటల సమయంలో ఈ దారుణం జరిగింది. ఐదుగురు వ్యక్తులు ఇంటి తలుపు తట్టి, లోపల ఉన్నవారు తలుపు తీయగానే బలవంతంగా లోపలికి చొరబడ్డారు. ఆ సమయంలో ఇంట్లో ముగ్గురు మహిళలు, ఇద్దరు పిల్లలతో సహా మొత్తం ఆరుగురు ఉన్నారు. దుండగులు వారిని బెదిరించి, ఒక మహిళపై లైంగిక దాడికి పాల్పడ్డారు. బెంగళూరు రూరల్ ఎస్పీ సీకే బాబా మాట్లాడుతూ, నిందితులు లైంగిక దాడి చేయడమే కాకుండా, ఇంట్లో నుంచి రెండు మొబైల్ ఫోన్లు, రూ. 25,000 నగదును దోచుకెళ్లారు"అని తెలిపారు. బాధితురాలి పెద్ద కుమారుడు అర్ధరాత్రి 12:30 గంటలకు పోలీసులకు సమాచారం అందించాడు. బాధితురాలు పశ్చిమ బెంగాల్‌కు చెందిన వారని, నిందితులు కూడా అదే ప్రాంతానికి చెందిన వారని పోలీసులు గుర్తించారు. ప్రస్తుతం బాధితురాలు ప్రాణాపాయం నుంచి బయటపడ్డారని ఎస్పీ తెలిపారు. నిందితుల అరెస్ట్, దర్యాప్తు ఈ కేసులో కార్తీక్, గ్లెన్, సుయోగ్ అనే ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. పరారీలో ఉన్న మరో ఇద్దరి కోసం ముమ్మరంగా గాలిస్తున్నారు. ఈ ఘటనపై సామూహిక అత్యాచారం, దోపిడీ కింద కేసు నమోదు చేసిన పోలీసులు, దర్యాప్తు కోసం ఓ డీఎస్పీ పర్యవేక్షణలో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు. నిందితులకు, బాధితురాలికి ముందే పరిచయం ఉందా అనే కోణంలో దర్యాప్తు జరుగుతోంది. ఒంటరిగా ఉన్న మహిళా ఇంట్లోకి జొరబడి అత్యాచారం బెంగళూరు: కర్ణాటక రాజధాని బెంగళూరులోదారుణ ఘటన చోటుచేసుకుంది. ఓ ఇంట్లోకి చొరబడిన ఐదుగురు దుండగులు, పశ్చిమ బెంగాల్‌కు చెందిన ఒక మహిళపై సామూహిక అత్యాచారానికి పాల్పడి, నగదు మరియు మొబైల్ ఫోన్లను దోచుకెళ్లారు.

## యుఎఇ లోని తెలుగువారి అభివృద్ధికి తోడ్పడండి



**సత్యసాయిజిల్లా, అక్టోబర్18:** ఎపి లో భారీ అవకాశాలు–యుఎఇలోని తెలుగువారి అభివృద్ధికి తోడ్పడండి. దుబాయ్ లోని భారత్ ఎంబసి ప్రతినిధులతో సిఎం చంద్రబాబు చర్చలు విజయవాడ: ఏపీలో లాజిస్టిక్స్ రంగాన్ని అభివృద్ధి చేసేలా ప్రణాళికలు రూపొందించినట్లు ఏపీ సీఎం చంద్రబాబు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్, యూఏఈ మధ్య పారిశ్రామిక బంధం బలపడేలా సహకరించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కోరారు. దుబాయిలోని భారత రాయబార కార్యాలయం ప్రతినిధులతో ఆయన బుధవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంలో పలు అంశాలను వారితో ప్రస్తావించారు. పెట్టుబడుల సాధనకు, నవంబర్ నెలలో జరిగే భాగస్వామ్య సదస్సుకు ఆహ్వానాలు పలికేందుకు యూఏఈలో మూడు రోజుల పర్యటన నిమిత్తం బుధవారం సీఎం చంద్రబాబు దుబాయ్. చేరుకున్నారు. ఈ సందర్భంగా దుబాయ్, అబుదాబి దేశాల్లో భారత రాయబార కార్యాలయం ప్రతినిధులతో సీఎం భేటీ అయ్యారు. దుబాయ్ ఇండియన్ కాన్సుల్ జనరల్ సతీష్ కుమార్ శివన్, అబుదాబిలోని ఇండియన్ ఎంబసీ డిప్యూటీ చీఫ్ ఆఫ్ మిషన్ అమర్నాథ్ తో సీఎం చంద్రబాబు సమావేశమయ్యారు. దుబాయ్ సహా యూఏఈ దేశాల్లోని వివిధ కంపెనీల వివరాలు, ఏపీలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలు, ఏయే రంగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు అనువుగా ఉంటుందనే అంశాలపై వారితో చర్చించారు. గ్రీన్ ఎనర్జీ, టెక్నాలజీ, క్వాంటం కంప్యూటింగ్, పెట్రో కెమికల్స్, పోర్టులు, లాజిస్టిక్స్, ఏవియేషన్, ఇండస్ట్రియల్ పార్కులు, రియల్ ఎస్టేట్, డేటా సెంటర్లు, ఆతిథ్య రంగం, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల్లో పెట్టుబడులను ఆకర్షించేలా ఏపీలో వనరులు, అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని ముఖ్యమంత్రి చెప్పారు. గూగుల్ సంస్థ విశాఖలో అతిపెద్ద డేటా ఏఐ హబ్ 15 బిలియన్ డాలర్లతో పెట్టుబడులు పెడుతోందని సీఎం వారికి వివరించారు. ఏపీకి 1054 కిలోమీటర్ల పొడవైన సుదీర్ఘ తీరప్రాంతంలో పోర్టులు, ఎయిర్ పోర్టులు, హార్బర్లను అభివృద్ధి చేస్తున్నామని వెల్లడించారు. ఏపీలో లాజిస్టిక్స్ రంగాన్ని అభివృద్ధి చేసేలా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించినట్టు సీఎం వివరించారు. యూఏఈ దేశాల సావరీన్ ఫండ్స్ ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఉన్న అవకాశాలపైనా వారితో ముఖ్యమంత్రి చర్చించారు. ఆంధ్రప్రదేశ్ లో వివిధ రంగాల్లో అపారమైన అవకాశాలను సద్వినియోగం చేసుకునేలా దుబాయ్ సహా వివిధ దేశాల కంపెనీలకు వివరించాలని ఎంబసీ ప్రతినిధులకు సీఎం సూచించారు. యూఏఈ ఏపీ పారిశ్రామిక బంధం ధృఢంగా ఉండేలా చూడాలని సూచించారు. ఇప్పటికే భారతదేశంలో పెట్టుబడులు పెట్టడానికి యూఏఈ దేశాలకు చెందిన వివిధ సంస్థలు ముందుకు వచ్చిన నేపథ్యంలో ఏపీలో ఉన్న అవకాశాలను ఆయా దేశాల్లోని కంపెనీలకు వివరించాలని చెప్పారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం వేగంగా అనుమతులు ఇస్తోందని అన్నారు. నవంబరు 14, 15 తేదీల్లో విశాఖపట్నంలో సీఐఐతో కలిసి భాగస్వామ్య సదస్సు నిర్వహిస్తున్నామని.. యూఏఈలోని వివిధ సంస్థలను ఆ సదస్సుకు ఆహ్వానిస్తున్నామని దుబాయిలోని భారత ఎంబసీ ప్రతినిధులకు సీఎం తెలిపారు. ప్రధాని మోదీ చొరవ వల్లే దేశంలో చాలా మార్పులు వచ్చాయని. భారత్ ను పెద్ద ఎత్తున ఆయన ప్రమోట్ చేస్తున్నారని అన్నారు. గ్రీన్ ఎనర్జీ. ఫుడ్ పార్క్ లోనూ యూఏఈ నుంచి పెట్టుబడులు వచ్చే అవకాశం ఉందని అమర్నాథ్ తెలిపారు. ఈ సమావేశంలో మంత్రులు బీసీ జనార్దన్ రెడ్డి, టీజీ భరత్, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. దుబాయ్ లోని అంతర్జాతీయ స్థాయి సంస్థలకు అవసరమైన టెక్నాలజీ నిపుణులను అందించేందుకు ఏపీ సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి చెప్పారు. యూఏఈలో తెలుగువాళ్లు ఉన్నారని. వారికి అవసరమైన సహకారాన్ని అందించాలని ఎంబసీ ప్రతినిధులను సీఎం చంద్రబాబు కోరారు. దుబాయ్ లో తన పర్యటన చివరి రోజున తెలుగు డయాస్పోరా కార్యక్రమం నిర్వహించనున్నట్టు సీఎం చంద్రబాబు చెప్పారు. అంతకు ముందు హైదరాబాద్ నుంచి దుబాయ్ కు చేరుకున్న సీఎం చంద్రబాబు నాయుడుకు స్థానిక తెలుగు ప్రజలు విమానాశ్రయానికి వచ్చి ఘనంగా స్వాగతం పలికారు. దుబాయిలో ఉన్న తెలుగు వారు. ప్రత్యేకించి మహిళలు తెలుగు సంప్రదాయ దుస్తుల్లో వచ్చి ముఖ్యమంత్రికి పుష్పగుచ్ఛాలు అందించి స్వాగతం తెలియచేశారు. తనకు స్వాగతం పలకడానికి వచ్చిన వారిని సీఎం అప్యాయంగా పలకరించారు.

## రాష్ట్ర సాధన కోసం కోదండరాం నిస్వార్థ కృషి



**టాలీవుడ్, అక్టోబర్18:** తెలంగాణ ఆవిర్భావంలో కోదండరాం పాత్ర చరిత్రలో నిలిచిపోయేదని, నిస్వార్థంగా నిజాయితీగా రాష్ట్ర సాధన కోసం కృషి చేశారని టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. బుధవారం నాంపల్లిలోని తెలంగాణ జనసమితి పార్టీ కార్యాల యంలో ఆ పార్టీ అధ్యక్షులు కోదండరాంతో టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ భేటీ అయ్యారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి టిజెఎస్ మద్దతుపై చర్చించారు. ఈ సందర్భంగా టిపిసిసి చీఫ్ మాట్లాడుతూ పదేళ్ల బిఆర్ఎస్ పాలన ఎలా గాడి తప్పిందో ప్రజలకు తెలుసునన్నారు. పదేళ్ల బిఆర్ఎస్ నిరంకుశ పాలన విముక్తి కోసం 2023లో మేమెంత కలిసి పోరాడామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధి కారంలోకి రావడానికి వారి సహకారం మరచి పోమని, ఉద్యోగ నియామక రూప కల్పనలో కోదండరాం సలహాలు సూచనలు విలువైనవని అన్నారు. ప్రజల ఆకాంక్షలు, ఆశయాలకు అనుగుణంగా ప్రజా పాలన సాగుతుందన్నారు. జూబ్లి హిల్స్ ఎన్నికలో మద్దతు కోరినట్లు తెలిపారు. యువకుడైన నవీన్ యాదవ్ను భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేసినట్లు వివరించారు. సిపిఐ, సిపిఎం, ఎంఐఎం పార్టీల మాదిరిగానే టిజెఎస్ మద్దతు కోరినట్లు తెలిపారు. బిజెపి మతవాద రాజకీయాలను తప్పుపట్టిన మహేష్ కుమార్ గౌడ్ కేంద్ర మంత్రి స్థాయిలో ఉండి బండి సంజయ్ ఏం మాట్లాడుతున్నారో అర్థమవుతుందా? అంటూ ప్రశ్నించారు. కేంద్రమంత్రికి స్థాయి వ్యక్తి నోటికొచ్చింది మాట్లాడటం విచారకరం అన్నారు. మత విద్వేషాలు రెచ్చగొట్టి, సెంటిమెంట్ రాజేసి లబ్ది పొందాలని బిజెపి నేతల వన్నాగం చేస్తున్నారని అన్నారు. జూబ్లిహిల్స్ (గిబి) ఉప ఎన్నికల్లో మతవాద శక్తులకు బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. మిత్ర పక్షాల విషయంలో ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటామని అన్నారు. ఎన్నికల సమ యంలో కాంగ్రెస్ పార్టీ ఉద్యమకారులకు గుర్తింపు ఇస్తామని ఇచ్చిన హామీని నెరవేర్చాలని, నిరుద్యోగ సమస్య పరిష్కారం కోసం ప్రభుత్వం వేగంగా చర్యలు చేపట్టాలని కోరారు. అలాగే గత సార్వత్రిక ఎన్నికల సందర్భంగా మిత్రపక్షంగా టిజెఎస్ పార్టీకి ఇచ్చిన హామీ మేరకు ప్రభు త్వంలో తగిన భాగస్వామ్యం కల్పించాలని, రానున్న స్థానికసంస్థల ఎన్నికల్లో పలుచోట్ల టిజెఎస్ అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని కోరారు. అదేవిధంగా బిసి రిజర్వేషన్ల సాధన కోసం తీవ్రం గా కృషి చేయాలని, ఆ ప్రయత్నానికి టిజెఎస్ పార్టీ తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక విషయంలో టిజెఎస్ రాష్ట్ర కమిటీసమావేశంలో చర్చించి తుది నిర్ణయం ప్రకటిస్తామని కోదండరాం తెలిపారు. ఈ కార్యక్రమంలో టిజెఎస్‌పార్టీ ఉపాధ్యక్షులు ప్రొఫెసర్‌పి. ఎల్. విశ్వేశ్వరరావు, ప్రధాన కార్యదర్శులు గొప్పగాని శంకర్రావు, పల్లెవినయ్, నిజ్జన రమేష్ ముదిరాజ్, ఆశప్ప, నాయకులు మాసంపల్లి ఆరుణ్‌కుమార్, సర్దార్జస్వంత్, బట్టల రామ చందర్, కొత్తరవి, ప్రశాంత్, హనుమంత్ రెడ్డి పాల్గొన్నారు.

## రష్యా చమురు సంస్థలపై ట్రంప్ ఆంక్షలు



**టాలీవుడ్, అక్టోబర్18:** ఉక్రెయిన్‌తో యుద్ధాన్ని ముగించాలని రష్యాపై ఒత్తిడి తెచ్చేందుకు చేస్తున్న ప్రయత్నాల్లో భాగంగా అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. రష్యాకు చెందిన రెండు అతిపెద్ద చమురు సంస్థలపై ఆంక్షలు విధించారు. దీంతో లుకాయిల్, రోస్‌నెఫ్ట్‌పై ప్రభావం పడుతుంది. ఈ ఆంక్షలు తీవ్రమైనవి, తర్వగా యుద్ధం పరిష్కారం అవుతుందని ఆశిస్తున్నట్లు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. ఇది ఒక ముఖ్యమైన రోజు అవుతుంది. ఇవి ఎంతో పెద్ద, ప్రభావవంతమైన ఆంక్షలు. వాటిని రష్యా రెండు ప్రముఖ చమురు కంపెనీలపై విధించాం. యుద్ధం పరిష్కారం అవుతుందని మేం ఆశిస్తున్నాం. క్షిపణులు, ఇతర ఆయుధాలపై వివిధ ప్రశ్నలకు సమాధానమిచ్చాం. కానీ వాటి అవసరం రాకూడదని భావిస్తున్నాం. వారు చాలా కాలంగా ఏర్పాటు చేసుకున్న సరిహద్దుల వద్దే ఆగి ఇంటికి తిరిగి వెళ్లాలని మేం కోరుకుంటున్నాం. 8వేల మంది సైనికులు మరణించారు గతవారం దాదాపు 8వేలమంది సైనికులు మరణించారు. రష్యన్లు, ఉక్రెయిన్లు ఇద్దరూ చనిపోయారు. ఇది చాలా విచిత్రమైన విషయం. ఇది ముగియాలని మేం కోరుకుంటున్నాం. ఈయుద్ధం నాలుగేళ్లుగా కొనసాగుతోంది. నేను అధ్యక్షుడిగా ఉన్నట్లయితే ఈ యుద్ధం మొదలయ్యేది కాద్దు అని ట్రంప్ వైట్ హౌస్‌లో నాటో ప్రధాన కార్యదర్శి మార్క్ రుట్‌తో కలిసి మీడియాతో మాట్లాడారు. ఇప్పుడు ఎందుకు ఆంక్షలు విధించారు అనే అడిగిన ప్రశ్నలకు, ఇది సరైన సమయం అనిపించిదని ట్రంప్ చెప్పారు. తాము చాలా కాలంగా ఎదురు చూస్తున్నామని చెప్పారు. ట్రంప్ నిర్ణయాన్ని నాటో ప్రధాన కార్యదర్శి మార్క్ రుట్‌ప్రశంసించారు. ఉక్రెయిన్‌లో శాంతి సాధనలో ట్రంప్ తీసుకున్న చర్యలు ప్రశంసనీయమైనవి అన్నారు. శాంతి ప్రక్రియపై రష్యాకు నిబద్ధత లేదు అలాగే రష్యాపై ఆంక్షలు విధిస్తున్నట్లు యూఎస్ ట్రెజరీ డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫారిన్ అసెట్స్ కంట్రోల్ ఆఫీస్ ఓ ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించింది. ఉక్రెయిన్‌తో యుద్ధం ముగించడమే కాకుండా శాంతి ప్రక్రియపై రష్యాకు నిబద్ధత లేకపోవడం వల్లే ఈ ఆంక్షలు విధించినట్లు పేర్కొంది. తమ నిర్ణయం ఆ దేశ చమురు రంగంపై ఒత్తిడి పెంచుతుందని, దీనివల్ల రష్యా ఆర్థికవ్యవస్థపై కూడా ప్రభావం పడుతుందని వెల్లడించింది. శాశ్వత శాంతి పూర్తిగా రష్యా చర్చలు జరపడానికి రావడంపై ఆధారపడి ఉందని తెలిపింది. యుద్ధం కారణంగా జరుగుతున్న హత్యలను ఆపడంతో పాటు తక్షణ కాల్పుల విరమణకు సమయం ఆసన్నమైందని ట్రెజరీ కార్యదర్శి స్కాట్ బెసెంట్ తెలిపారు. భారత్ నుంచి తనకు హామీ మరోవైపు రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు చేయడం గురించి ట్రంప్ మరోసారి వ్యాఖ్యలు చేశారు. ఈ ఏడాది చివరి నాటికి రష్యా నుంచి భారత్ చమురు దిగుమతులను భారీగా తగ్గిస్తుందని పేర్కొన్నారు. తగ్గింపు క్రమంగా ఉంటుందని, ఇది మంచి చర్య అని అన్నారు. ఈ మేరకు భారత్ నుంచి తనకు హామీ వచ్చిందని కూడా పునరుద్ఘాటించారు. ట్రంప్ చేస్తున్న ఈ వాఖ్యలపై భారత్ ఖండిస్తూనే వస్తుంది. అయినా, అగ్రరాజ్యం అధ్యక్షుడు మళ్లీ మళ్లీ ఇలాంటి ప్రకటనలే చేయడం గమనార్హం.

## అమృత్ 2.0 పనులకు ప్రభుత్వం ఆమోదం

**విజయవాడ, అక్టోబర్23:** పట్టణ స్థానిక సంస్థల్లో తాగునీటి సరఫరా, మురుగు నీటి శుద్ధి, ఇతరత్రా 281 ప్రాజెక్టుల పనులు అమృత్ 2.0 లో చేపట్టేందుకు రూ.10,319 కోట్లతో సవరించిన అంచనాలను ప్రభుత్వం ఆమోదించింది. కన్వెషనల్ హ్యాబ్రిడ్ యాన్యుటీ మోడల్ (చామ్)లో పనులు పూర్తి చేసేందుకు అనుమతించింది. ఈ మేరకు పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్కుమార్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. వైఎస్సార్సీ హయాంలో రాష్ట్ర ప్రభుత్వ వాటా నిధులు సరిగా కేటాయించని కారణంగా నిలిచిపోయిన అమృత్ 2.0పనులు ఇప్పుడు ఛామ్ మోడల్లో పూర్తిచేయాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. అంచనా వ్యయంలో 60 మొత్తాన్ని గుత్తేదారు సంస్థలు సమకూర్చనున్నాయి. వీటిని వడ్డీతో పదేళ్లలో 40 వాయిదాల కింద రాష్ట్రప్రభుత్వం తిరిగి చెల్లించనుంది. మిగతా 40 నిధులు పట్టణ స్థానిక సంస్థల వాటాతో పాటు 15,16వ ఆర్థిక సంఘం నిధుల్లో నుంచి ఖర్చు చేయనున్నారు. ప్రతి బిల్లులో నుంచి 7.5 మొత్తాలు తగ్గించి గుత్తేదారులకు చెల్లించేవిధానానికి చామ్ మోడల్లో మినహాయించారుఈ మొత్తాలు పనులు పూర్తయ్యాక తిరిగి గుత్తేదారులకు చెల్లిస్తుంటారు. జాతీయ రహదారుల అథారిటీ పనుల్లో ఇలాంటి మినహాయింపు ఇచ్చినందున.. అదే మోడల్ని అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రాజెక్ట్ అంచనా వ్యయంలో 60 మొత్తాలు గుత్తేదారులే పెట్టుబడిగా పెడుతున్నందున బిల్లుల్లో ప్రతిసారీ 7.5 కోత పెట్టాలన్న నిర్ణయం పైనా గుత్తేదారు సంస్థలు అభ్యంతరం తెలిపాయి. 202526 ఎస్ఎస్ఆర్ రేట్ల ప్రకారం టెండర్లు పిలిచేందుకు పురపాలక శాఖ ప్రజారోగ్య ఇంజనీరింగ్ విభాగం ఈఎన్సీకి అనుమతిస్తూ ప్రభుత్వం





ఉత్తర్వులిచ్చింది. ఏపీ పట్టణాభివృద్ధి చరిత్రలో అతి పెద్ద పెట్టుబడి ప్రాజెక్టుగా రికార్డ్, పట్టణాల్లో మెరుగైన త్రాగునీరు, డ్రైనేజీ సుపాయంరూ. 10,319.93 కోట్లతో 281 పనులకు పరిపాలనా ఆమోదం తెలుపుతూ మున్సిపల్ శాఖ ఆమోదం ఎపియుఎఫ్ ఐడిసి, పబ్లిక్ హెల్త్, గ్రీన్ బిల్డింగ్స్ కార్పొరేషన్లకు భాధ్యతలుమొత్తం ప్రాజెక్ట్ ఖర్చులో కేంద్రం నుంచి రూ. 4,470 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూ. 2,490 కోట్లు, ఫైనాన్స్ కమీషనర్ నిధులు రూ. 925 కోట్లు, పట్టణాల వాటా రూ. 590 కోట్లుమొత్తం ప్రాజెక్ట కాంప్లెక్స్ రూ. 6,477 కోట్లు, పదేళ్ళ నిర్వహణ ఖర్చు రూ. 1499 కోట్లు, వడ్డీ ఖర్చు రూ. 2,344 కోట్లు కేటాయించారు. .

## 5 లక్షల ఉద్యోగులకు అమెజాన్ లేఆఫ్‌లు




**హైదరాబాద్, అక్టోబర్23:** ఏఐ వచ్చి ఇప్పటికే చాలా ఉద్యోగాలను సొంతంచేసేసుకుంది. ఏఐను అడాప్ట్ చేసుకుంటున్న కంపెనీలు చాలా మంది ఉద్యోగాలను నుంచి తీసేస్తున్నారు. దానికి తోడు ఖర్చులను తగ్గించుకోవడానికి, వీసాల బాధ నుంచి తప్పించుకోవడానికి కూడా లేఆఫ్‌లను చేస్తున్నాయి. దిగ్గజ కంపెనీల్లో ఒకటైన అమెజాన్ కూడా ఈ ఏడాది భారీగా ఉద్యోగాలను పీకిపారేసింది. ఇప్పుడు మరో 5 లక్షల మందికి ఎసరు పెట్టడానికి రెడీఅయింది. ఆటోమేషన్, ఏఐలను దాటుకుని ఏకంగా రోబోలతో పని చేయించుకోవడానికి సిద్ధమైంది. దీంతో 75 శాతం పనిని ఆటోమేట్ చేవచ్చని అంచనా వేస్తోంది. 2027 నాటికి అమెరికాలో 1, 60,000 కంటే ఎక్కువ మందికి లేఆఫ్‌లు అమెజాన్ ఆటోమేషన్ బృందం దీనిపై పని చేస్తోంది. నెమ్మదిగా మనుషుల స్థానంలో రోబోలను పనిలోకి తీసుకువస్తోంది. త్వరలోనే 5 లక్షల ఉద్యోగాలను అమెజాన్ రోబోలతో భర్తీ చేయనున్నట్లు తెలుస్తోంది. భవిష్యత్తులో దీన్ని మరింత పెంచుతుందని కూడా చెబుతున్నారు. 2027 నాటికి అమెరికాలో 1,60,000 కంటే ఎక్కువ మందిని ఉద్యోగాలను తప్పించడం లేదా. నియమించకుండా ఉండేందుకు అమెజాన్ ఆటోమేషన్ బృందం పని చేస్తోంది. దీని వలన అమెజాన్ ఎంచుకునే, ప్యాకింగ్, డెలివరీ చేసే ప్రతి వస్తువుపై కంపెనీకి దాదాపు 30 సెంట్లు లేదా రూ. 26 ఆదా అవుతుందని అంచనా వేస్తున్నారు. ఇది 2033 నాటికి దాదాపు 6లక్షల రోబోలు అమెజాన్‌లో పని చేస్తాయని చెబుతున్నారు. 2012లో అమెజాన్ రోబోటిక్స్ తయారీ సంస్థ కివాను 775 మిలియన్లకు కొనుగోలు చేయడంతో రోబోటిక్ ఆటోమేషన్‌లోకి తొలిసారిగా ప్రవేశించింది. ఆండీ జాస్సీ. ఆండ్రూ ఆర్. జాస్సీ (జననం జనవరి 13, 1968)ఒక అమెరికన్ వ్యాపార కార్యనిర్వాహకుడు, అతను జూలై 2021 నుండి అమెజాన్ అధ్యక్షుడు మరియు చీఫ్ ఎగ్జిక్యూటివ్‌ఆఫీసర్‌గా ఉన్నారు, వ్యవస్థాపకుడు జెఫ్ బెజోస్ తరువాత ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్‌గా కొనసాగుతున్నారు. బిగ్ టెక్ ఆల్ఫాబెట్, అమెజాన్, ఆపిల్, మెటా మరియు మైక్రోసాఫ్ట్ లను బిగ్ ఫైవ్ టెక్ కంపెనీలుగా పిలుస్తారు. అవి అత్యంత విలువైన ప్రభుత్వ సంస్థలలో ఒకటి.





## భయపెడుతున్న మరో మహమ్మారి .. తొలి కేసు నమోదు!




అంటువ్యాధుల భయం వీడటం లేదు.కోవిడ్ దగ్గరనుంచీ ఏదో ఒకకొత్త వైరస్ భయపెడుతూనే ఉంది.తాజాగా మంకీపాక్స్ తాలూకా కొత్త వేరియంట్ అంటువ్యాధి నెదర్లాండ్స్‌లో కనిపించింది.ఆ దేశ ఆరోగ్య,సంక్షేమం,క్రీడా మంత్రి జాన్ ఆంథోనీ బ్రూయిన్ పార్లమెంటుకు రాసిన లేఖలో ఈవిషయాన్ని ప్రకటించారు.అక్టోబర్ 17న దీనిని గుర్తించామని.పరీక్షల తర్వాత దానిని మంకీపాక్స్ వేరియంట్ 1బి గా నిర్థారించామని తెలిపారు.యూరోపియన్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్,ప్రపంచ ఆరోగ్య సంస్థ పరిస్థితిని పర్యవేక్షిస్తున్నాయని జాన్ ఆంథోన్ చెప్పారు.అయితే ఈ వేరియంట్ వ్యాప్తి తక్కువగా ఉందని ఆయనతెలిపారు.మంకీపాక్స్ కొత్త వేరియంట్ అయితే నెదర్లాండ్స్‌లో మంకీపాక్స్ కొత్త వేరియంట్ వ్యాపించిన వ్యక్తి దేశం వదిలిబయటకు ఎక్కడికీ వెళ్ళలేదని తెలుస్తోంది. దానిని బట్టి నెదర్లాండ్స్‌లోనే వ్యాపించిందని నిర్థారించారు.ప్రస్తుతం ఇన్ఫెక్షన్ సోకిన వ్యక్తిని ఐసోలేషన్‌లో ఉంచారు.అతను అంతకు ముందు తిరిగి ప్రదేశాలు,కలిసిన వ్యక్తులను కనుగొనడానికి ప్రయత్నిస్తున్నారు. మంకీపాక్స్ వేరియంట్ 1బి ఒక వైరల్ వ్యాధని నెదర్లాండ్స్ ప్రభుత్వం చెబుతోంది. ఇది ప్రధానంగా చర్మం నుంచి చర్మానికి వ్యాపిస్తుందని చెబుతున్నారు. ఇది సోకిన వారికి జ్వరం,అలసట,కండరాల నొప్పులు,గొంతు నొప్పి,దద్దుర్లు ,వెన్నునొప్పి లక్షణాలు కనిపిస్తాయి.మంకీపాక్స్ వ్యాధి చర్మం,నోటి ద్వారా,ఎక్కువ మంది లైంగిక భాగస్వాములు ఉన్నా తొందరగా వ్యాపిస్తుందని నెదర్లాండ్స్ ఆరోగ్యశాఖ తెలిపింది.

## నేటితో ముగియనున్న మద్యం టెండర్ల




**హైదరాబాద్,అక్టోబర్23:**తెలంగాణ రాష్ట్రంలో కొత్త మద్యం దుకాణాల లైసెన్సుల కోసం కొనసాగుతున్న దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియకు ఈరోజు (గురువారం) తెరపడనుంది.రాష్ట్ర వ్యాప్తంగాఉన్న మొత్తం 2,620 మద్యం దుకాణాల కోసం దరఖాస్తులు చేసుకునేందుకు సాయంత్రం 5 గంటల వరకు అవకాశం కల్పించారు.చివరి రోజు కావడంతో దరఖాస్తుదారుల నుంచి భారీ స్పందన వస్తుందని అధికారులు అంచనా వేస్తున్నారు.దరఖాస్తుల సంఖ్య, గడువు పెంపు వాస్తవానికి ఈ గడువు రెండు రోజుల క్రితమే ముగియాల్సి ఉన్నప్పటికీ,బీసీ బంద్, బ్యాంకులకు సెలవులు ఉండటం వల్ల దరఖాస్తు చేసుకోలేకపోయామని పలువురు విజ్ఞప్తి చేశారు. దీంతో ఎక్సైజ్ శాఖ అభ్యర్థుల సౌకర్యార్థం గడువును మరో రెండు రోజులు పొడిగించిన విషయం తెలిసిందే.అక్టోబర్ 18 నాటికి 89,344 దరఖాస్తులు రాగా,బుధవారం సాయంత్రం నాటికి ఆ సంఖ్య 90,316కు చేరింది.చివరి రోజున దరఖాస్తులు వెల్లువెత్తే అవకాశం ఉండటంతో,ఎలాంటి సాంకేతిక ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా కేంద్రాల్లో ప్రత్యేక కౌంటర్లు,హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు.లాటరీ ద్వారా కేటాయింపు ఈసారి మద్యం దుకాణాల కేటాయింపు ప్రక్రియను అత్యంతపారదర్శకంగా నిర్వహించేందుకు ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకుంటోంది. దరఖాస్తుల స్వీకరణ ముగిసిన తర్వాత,ఈ నెల 27న లాటరీ పద్ధతిలో దుకాణాలను కేటాయించనున్నారు.ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో ప్రజల సమక్షంలో,పూర్తి వీడియో రికార్డింగ్‌తో నిర్వహించనున్నట్లు ఎక్సైజ్ శాఖ స్పష్టం చేసింది.ఈ టెండర్ల ద్వారా ప్రభుత్వ ఖజానాకు భారీగా ఆదాయం సమకూరుతుందని ఆర్థిక నిపుణులు విశ్లేషిస్తున్నారు.

## చిటికెలో కొత్త కరెంట్ కనెక్షన్

**విజయవాడ,అక్టోబర్23:**ఆంధ్రప్రదేశ్‌లో కొత్తగా విద్యుత్ కనెక్షన్ తీసుకోవాలనుకునే వారికి ఇది శుభవార్త.ఇక పై రోజుల తరబడి నిరీక్షణ,అధికారుల చుట్టూ తిరిగే అవసరం లేకుండా,దరఖాస్తు చేసిన వెంటనే కనెక్షన్ పొందేలా ప్రభుత్వం కీలక మార్పులు తీసుకొచ్చింది.ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఏపీఈపీడీసీఎల్) కొత్త కనెక్షన్ల జారీ ప్రక్రియను అత్యంత సులభతరం చేసింది.ఇకపై 150 కిలోవాట్ల వరకు విద్యుత్ కనెక్షన్లకు ముందుగానే నిర్ధారించిన ఫిక్స్‌డ్ చార్జీలను అమలు చేయనున్నారు.దరఖాస్తు సమయంలోనే వినియోగదారులు తమకు కావాల్సిన లోడ్‌ను బట్టి ఈ నిర్దేశిత రుసుము చెల్లిస్తే చాలు, ఎలాంటి ఆలస్యం లేకుండా వెంటనే కనెక్షన్ మంజూరు అవుతుంది.ఈ కొత్త విధానం వల్ల ఇప్పటివరకు తప్పనిసరిగా ఉన్న సైట్ ఇన్‌స్పెక్షన్,ఎస్టిమేషన్ వంటి ప్రక్రియలు పూర్తిగా తొలగిపోనున్నాయి.గతంలో అంచనాల పేరుతో జరిగేజాప్యాన్ని,అవకతవకలను అధిగమించేందుకు,కేంద్రవిద్యుత్ మంత్రిత్వ శాఖ మార్గదర్శకాలకు అనుగుణంగా ఈజ్ ఆఫ్ లివింగ్ ను ప్రోత్సహించే లక్ష్యంతో ఈ మార్పులు చేశారు.

## మళ్లీ తండ్రి కాబోతున్న రామ్ చరణ్.. మెగా సంబరాలు



**టాలీవుడ్,అక్టోబర్23:**మెగా ఇంట్లో సంబరాలు మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ మరియు ఆయన సతీమణి ఉపాసన కొణిదెల దంపతుల జీవితంలో మరోసారి ఆనందం వెల్లివిరిసింది.ఉపాసన రెండో సంతానాన్ని కని పెట్టబోతున్నారని,ఆమె స్వయంగా సోషల్ మీడియా ద్వారా సూచనప్రాయంగా వెల్లడించడంతో అభిమానులు ఆనందంలో మునిగిపోయారు.ఇటీవల దీపావళి వేడుకల సందర్భంగా ఉపాసన తన ఇంట్లో జరిగిన వేడుకలకు సంబంధించిన వీడియోను సోషల్ మీడియాలో పంచుకున్నారు.ఆ వీడియోలో ఉపాసన ప్రెగ్నెన్సీ గ్లో కనిపించడంతో ఆమె మరోసారి గర్భవతినని అభిమానులు అంచనా వేశారు.సన్నిహితుల సమక్షంలో ఘనంగా జరిగిన సీమంతం వేడుక ఈ వార్త వెలుగులోకి వచ్చిన కొద్ది రోజులకే ఉపాసన కోసం కుటుంబ సభ్యులు సీమంతం వేడుకను ఘనంగా నిర్వహించారు.మెగా మరియు కామినేని కుటుంబ సభ్యులతో పాటు సన్నిహిత మిత్రులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ భార్య అన్నా లెజినోవా ఈ వేడుకకు హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.సీమంతం వేడుకలో స్నేహపూర్వక వాతావరణం నెలకొంది. పూలతో అలంకరించిన నివాసంలో సాంప్రదాయ పద్ధతుల్లో వేడుక నిర్వహించబడింది. వేడుకకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అభిమానులు,సినీ ప్రముఖులు రామ్ చరణ్-ఉపాసన దంపతులకు తమ శుభాకాంక్షలను తెలియజేస్తున్నారు.

## మహిళల వరల్డ్‌కప్ ఫైనల్ భారత్‌లోనే



**న్యూఢిల్లీ,అక్టోబర్ 23:** మహిళల వన్డే వరల్డ్ కప్ లీగ్‌దశ ముగిసింది. ఫైనల్ మ్యాచ్ భారతంలోనే జరగనుంది,నవీ ముంబయ్‌స్టేడియంలోఆతిథ్యం అందుతుంది.టోర్నీలో ఇప్పటికే మూడు జట్లు సెమీస్‌కి చేరుకున్నాయి.నాలుగో స్థానం కోసం భారత జట్టు,న్యూజిలాండ్,శ్రీలంక కష్టపడి పోటీ పడుతున్నారు.ఇకటోర్నీ నుంచి బంగ్లాదేశ్, పాకిస్తాన్ జట్లునిష్క్రమించడంతో ఫైనల్‌కు సంబంధించిన వెనుకబడిన సమస్యలునివారించబడ్డాయి. భారత మహిళల జట్టు ఇప్పటివరకు మిశ్రమ ఫలితాలు సాధించింది.మొదటి రెండు మ్యాచ్‌లను గెలిచినా,తర్వాత మూడు మ్యాచ్‌లలో ఓడిపోయి సెమీస్‌కు చేరే మార్గం మరింత కష్టతరమైంది. న్యూజిలాండ్‌తో గురువారం జరగబోయే కీలక మ్యాచ్‌లో విజయవంతమైతే భారత జట్టు సెమీస్‌కి చేరుతుందనేది ముఖ్య అంశం.ఆ తర్వాత,అక్టోబర్ 26న చివరి లీగ్ మ్యాచ్‌లో బంగ్లాదేశ్‌తో భారత్ తలపడనుంది.ఈ ఫైనల్ భారత క్రికెట్ అభిమానులకు ప్రత్యేక ఉత్సాహాన్ని నింపనుంది,మరియు దేశీయ అంకితభావం ఫలితంగా మహిళల క్రీడాకారులకు మరింత గుర్తింపు తెస్తుంది.

## సచిన్ కంటే 5 వేల పరుగులు ఎక్కువ చేసేవాడిని



**ఆస్ట్రేలియా,అక్టోబర్23:**ఆస్ట్రేలియా క్రికెట్‌దిగ్గజం ,మిస్టర్ క్రికెట్‌గా పేరుగాంచిన మైక్ హస్సీ తన అంతర్జాతీయ కెరీర్ పె ఆసక్తికం వ్యాఖ్యలు చేశారు.అంతర్జాతీయ వేదికపైకి ఆలస్యంగా అడుగుపెట్టడంపై ఆయన తన అభిప్రాయాన్ని ఒక ఇంటర్వ్యూలో పంచుకున్నారు.దేశీయ క్రికెట్‌లో అత్యుత్తమ ప్రదర్శనకనబరిచినప్పటికీ, ఆస్ట్రేలియా జట్టులో అప్పట్లో ఉన్న తీవ్రమైన పోటీ కారణంగా,హస్సీకి 28 ఏళ్ల వయసులో గానీ జాతీయ జట్టు తరఫున ఆడే అవకాశం రాలేదు.గణాంకాలపై హస్సీ అభిప్రాయంఒకవేళ తనకు మరికొంత ముందుగా ఆస్ట్రేలియా తరఫున ఆడే అవకాశం లభించి ఉంటే, తన అంతర్జాతీయ గణాంకాలు ఇంకోలా ఉండేవి అని హస్సీ అన్నారు.ముందుగా ఛాన్స్‌లు వచ్చి ఉంటే,నా గణాంకాలు వేరేలా ఉండేవి. బహుశా సచిన్ టెండూల్కర్ కంటే 5 వేల పరుగులు ఎక్కువ చేసుండేవాడిని.నా కెరీర్‌లో అత్యధిక సెంచరీలు,మరిన్ని యాషెస్, మరియు వరల్డ్‌కప్ గెలుపులు వంటివెన్నో నమోదయ్యేవి'అని ఆయన పేర్కొన్నారు.దేశీయ క్రికెట్‌లో అద్భుత ప్రదర్శన ఆస్ట్రేలియా జట్టులోకి ఆలస్యంగా అడుగుపెట్టడానికి ముందు, మైక్ హస్సీ దేశీయ ఫస్ట్‌క్లాస్ క్రికెట్‌లో అద్భుతమైన ప్రదర్శన కనబరిచారు.ఫస్ట్‌క్లాస్ క్రికెట్‌లో హస్సీ ఏకంగా 61 సెంచరీలు మరియు 23 వేలకు పైగా పరుగులు నమోదుచేశారు.అయినప్పటికీ,అప్పటి ఆస్ట్రేలియా జట్టుప్రపంచంలోనే అత్యంతబలమైన జట్టుగా ఉండటం,మరియు బ్యాటింగ్‌లో పటిష్టమైన ఆటగాళ్లు ఉండటం వల్ల ఆయన అంతర్జాతీయ అరంగేట్రం ఆలస్యమైంది.హస్సీ చేసిన ఈ వ్యాఖ్యలు,గొప్ప టాలెంట్ ఉన్నప్పటికీ అవకాశం కోసం ఎంతగా ఎదురుచూడాల్సి వచ్చిందో స్పష్టం చేస్తున్నాయి.

## కొత్త విధానంలో వీసా మార్పులతో స్వాగతం పలుకుతున్న కెనడా




**కెనడా,అక్టోబర్23:** హెచ్1బీ వీసా ఫీజును లక్ష డాలర్లకు పెంచుతూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకున్న నిర్ణయంపై స్వదేశంలోనే వ్యతిరేకత వ్యక్తం అవుతోంది.దాని వల్ల అమెరికాకే నష్టం జరుగుతుందని అమెరికన్లు అభిప్రాయపడుతున్నారు.ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని పలువురు అమెరికా కాంగ్రెస్ సభ్యులు కాంగ్రెస్‌కు లేఖ రాశారు.హెచ్1బీ ఫీజు పెంచితే.అమెరికా కంపెనీలతో పోటీ పడుతున్న విదేశీ కంపెనీలు టెక్ నిపుణులను ఆకర్షిస్తాయని అన్నారు.వీరు అభిప్రాయపడినట్లే. హెచ్1బీ వీసా కోసం ఎదురు చూస్తున్న వారిని ఆకర్షించేందుకు పలు దేశాలు ప్రయత్నాలు ముమ్మరం చేశాయి.అందులో ముఖ్యంగా అమెరికా పొరుగు దేశం కెనడా.కొత్త ప్రతిపాదన చేసింది.తమ వలస విధానంలో మార్పులు చేస్తున్నట్లు ప్రకటించింది.ట్రంప్, హెచ్1బీ ఫీజును భారీగా పెంచడం వల్ల ప్రభావితమైన వారిని ఆకర్షించేందుకు ఇమ్మిగ్రేషన్ విధానంలో మార్పులు చేయనున్నట్లు కెనడా ప్రధాని మార్క్ కార్నీ ప్రకటించారు.వచ్చే బడ్జెట్‌లో దానికి సంబంధించిన కొత్త విధానాన్ని ప్రకటిస్తామని తెలిపారు. కెనడా సామాజిక, ఆర్థిక అవసరాలకు తగ్గట్లు వలసలను అనుమతిస్తామని పేర్కొన్నారు. కాగా, హెచ్1బీ వీసాతో అమెరికాలో ఉద్యోగం చేయాలనుకునే ఆశావహులను.కెనడా వైపు ఆకర్షించడమే ఈ కొత్త వలస విధానం లక్ష్యంగా తెలుస్తోంది.కాగా, కెనడా మాజీ ప్రధాని జస్టిన్ ట్రూడో వలసలపై కఠిన ఆంక్షలు విధించిన విషయం తెలిసిందే.వాల్‌మార్ట్ హెచ్1బీ వీసాదారుల నియామకాల నిలిపివేత వీసా ఫీజు పెంపు గందరగోళం నేపథ్యంలో చాలా అమెరికన్ కంపెనీలు హెచ్1బీ టెక్ నిపుణులను తీసుకునేందుకు జంకుతున్నాయి.ఇటీవల రిటైల్ దిగ్గజం వాల్‌మార్ట్ హెచ్1బీ వీసాదారుల నియామకాలను నిలిపివేసింది.ఇదిలా ఉండగా, హెచ్1బీ వీసా ఫీజుపై నెలకొన్న సందేహాలపై ఇటీవల అమెరికా ప్రభుత్వం క్లారిటీ ఇచ్చింది. దాని ప్రకారం హెచ్1బీ వీసాపై విధించిన లక్ష డాలర్ల ఫీజు.అమెరికాలోనే ఉండి వీసా స్టేటస్‌ను (ఎఫ్1 నుంచి హెచ్1బీ) మార్చుకునే వారికి వర్తించదు.అంతేకాకుండా ఇప్పటికే హెచ్1బీ ఉండి కొనసాగింపు కోరే వారికి కూడా ఈ లక్ష డాలర్ల ఫీజు వర్తించదని పేర్కొంది.

## కోహ్లీ, రోహిత్ ఎందుకు ఫెయిల్ అయ్యారంటే?



**న్యూఢిల్లీ, అక్టోబర్ 23:**ఆస్ట్రేలియాతో జరిగిన తొలి వన్డేలో భారత జట్టు స్టార్ బ్యాట్స్‌మెన్ విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ ఆఫైల్ కావడం చాలా చర్చలకు దారి తీసింది.ఇరు ఆటగాళ్ల ప్రదర్శనపై అనేక విమర్శలు వస్తున్న సందర్భంలో భారత బ్యాటింగ్ కోచ్ సితాన్షు కోటక్ నిజమైన పరిస్థితిని వెల్లడించారు. ఆయన ప్రకారం,వారి వైఫల్యానికి ప్రాక్టీస్ లోపం కారణం కాదు.నిజానికి ఆట మధ్యలో వచ్చిన వర్షం,మైదానంలో బ్యాట్స్‌మెన్‌ల ఏకాగ్రతను ప్రభావితం చేసింది. కోటక్ చెప్పారు:రోహిత్, కోహ్లీ ఇద్దరూ అనుభవజ్ఞులు.వర్షం కారణంగా ప్రతి రెండు ఓవర్లకోసారి డ్రెస్సింగ్ రూమ్‌కి వెళ్లి మళ్లీ మైదానంలో ఆడక తప్పలేకపోవడం ఆడే వారికీ కష్టం.వర్షం కారణంగాఆట ఆగడం,ఆస్ట్రేలియా మొదట బ్యాటింగ్ చేసిన సందర్భం,అన్ని కారణాలు కలిపి వారి ప్రదర్శనను ప్రభావితం చేశాయి.వారు సరైన శిక్షణ,ప్రాక్టీస్ చేసినారనే విషయంపై నమ్మకంతో ఉండవచ్చు.ఒకే మ్యాచ్ ఆధారంగా వారిని అంచనా వేయడం తొందరపాటు అవుతుంది.26 ఓవర్లకు కుదించిన మ్యాచ్‌లో రోహిత్ 8 పరుగులకే,కోహ్లీ డక్‌అవుట్ అయ్యారు.డక్‌వర్త్‌లూయిస్ పద్ధతిలో భారత్ 7 వికెట్ల తేడాతో ఓటమి పాలైందని కోటక్ వివరించారు.ఆస్ట్రేలియాకు పర్యటనకు ముందే ఇద్దరు ఆటగాళ్ల సన్నద్ధత పూర్తి,ఫిట్‌నెస్ స్థాయి ఉన్నారని,కాబట్టి వర్షం వంటి ఆటంకాలే అసలు కారణమని ఆయన స్పష్టం చేశారు.

## పెళ్లి పీటలు ఎక్కబోతున్న నారా రోహిత్



టాలీవుడ్ హీరో నారా రోహిత్,నటి సిరిలేళ్ల త్వరలో వివాహ బంధంతో ఒక్కటి కాబోతున్నారు.ఇటీవలే వీరి పెళ్లి పనులు కూడా ప్రారంభమైనట్లు తెలుపుతూ,సిరిలేళ్ల పసుపు దంచే కార్యక్రమం ఫోటోలను సోషల్ మీడియాలో పంచుకున్నారు.ఈ నేపథ్యంలో,అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న వీరి వివాహ తేదీకి సంబంధించిన అప్‌డేట్ తాజాగా నెట్టింట వైరల్ అవుతోంది.ఈ జంట అక్టోబర్ 30న వివాహ బంధంలోకి అడుగుపెట్టనున్నట్లు సమాచారం.కుటుంబ సభ్యులు,బంధుమిత్రుల సమక్షంలో ఆ రోజు మూడు ముళ్ల బంధంతో ఈ జంట ఒకటి కానుంది.హైదరాబాద్‌లో నాలుగు రోజుల వేడుకలు నారా రోహిత్,సిరిలేళ్ల వివాహ వేడుకలు దాదాపు నాలుగు రోజుల పాటు అంగరంగ వైభవంగా జరగనున్నాయి.హైదరాబాద్‌లో పలు వేదికల్లో ఈ వేడుకలు ఏర్పాటు చేశారు. తెల్లాపూర్‌లోని మండువా ప్రాంగణంలో హల్దీ వేడుకలతో వివాహ కార్యక్రమాలు ప్రారంభమవుతాయి.ఆ తర్వాత,ఐటీసీ గ్రాండ్ కాకతీయలో "పెళ్లి కొడుకును చేస్తే వేడుక నిర్వహించనున్నట్లు తెలుస్తోంది.అనంతరం మళ్లీ మండువా ప్రాంగణంలో మెహందీ వేడుక జరగనున్నట్లు సమాచారం.వీరి వివాహ వేడుకలకు సినీ తారలు మరియు రాజకీయ ప్రముఖులు హాజరుకానున్నారు.

## నేను బాధ్యత లేని తల్లిని కాదు: రేణు దేశాయ్



**టాలీవుడ్,అక్టోబర్23:**కొద్ది రోజులుగా తాను సన్యాసం స్వీకరించబోతున్నట్లు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్న వార్తలపై నటి రేణు దేశాయ్ స్పందించారు.తాను చెప్పిన మాటలను తప్పుగా అర్థం చేసుకుని ప్రచారం చేస్తున్నారని,అది కేవలం సరదాగా అన్న వ్యాఖ్య మాత్రమేనని ఆమె స్పష్టం చేశారు.ఒక ఇంటర్వ్యూలో యాంకర్ అడిగిన "భవిష్యత్ ప్లాన్ ఏమిటి?" అన్న ప్రశ్నకు తాను నవ్వుతూ "సన్యాసం తీసుకుంటా అని చెప్పానని వివరించారు.అయితే, ఆ జోక్‌ను కొన్ని మీడియా సంస్థలు తీవ్రంగా తీసుకుని వార్తలుగా మార్చడం పట్ల ఆమె అసంతృప్తి వ్యక్తం చేశారు.నేను బాధ్యతారహిత తల్లి కాదు. నా పిల్లలు ఇంకా చిన్నవాళ్లు. వాళ్ల భవిష్యత్తు నా చేతుల్లో ఉంది.వారిని వదిలేసి సన్యాసం తీసుకునే ఆలోచన నాకు లేదు,అని రేణు స్పష్టం చేశారు.తనకు ఆధ్యాత్మికత అంటే ఆసక్తి ఉన్నప్పటికీ, పిల్లల బాధ్యత ముందుగా అని తెలిపారు.ఇలాంటి విషయాలను నేను 65 ఏళ్లు దాటిన తర్వాత ఆలోచిస్తాను గానీ, ఇప్పుడే కాదు,అంటూ నవ్వుతూ చెప్పారు. అలాగే, మీడియాలో ఇలాంటి చిన్న విషయాలను పెద్దగా చూపించడం కంటే, సమాజంలో ఉన్న నిజమైన సమస్యలపై దృష్టి పెట్టాలని సూచించారు.తెలుగు ప్రేక్షకులకు "బద్రి సినిమాతో పరిచయమైన రేణు దేశాయ్,ఇటీవల టైగర్ నాగేశ్వరరావు చిత్రంతో మళ్లీ నటనలోకి అడుగుపెట్టారు.నటనతో పాటు ఆమె సామాజిక సేవ,జంతు వంటి అంశాలపై సోషల్‌మీడియాలో తరచుగాస్పందిస్తుంటారు.

## మారనున్న బ్యాంకు నిబంధనలు నవంబర్ 1 నుంచి అమలు



**విజయవాడ,అక్టోబర్23:**బ్యాంకు ఖాతాదారులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త అందించింది.డిపాజిట్ ఖాతాలు,సేఫ్టీ లాకర్లకు సంబంధించిన నామినేషన్ సౌకర్యాలలో కీలకమార్పులు తీసుకువచ్చింది.కొత్తనిబంధనల ప్రకారం,ఖాతాదారులు ఇకపై ఒకరికి బదులుగా గరిష్ఠంగా నలుగురిని నామినీలుగా నియమించుకోవచ్చు.ఈ కొత్త విధానం నవంబర్ 1 నుంచి దేశవ్యాప్తంగా అమల్లోకి వస్తుందని కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ గురువారం ఒక ప్రకటనలో స్పష్టం చేసింది.నామినేషన్ విధానంలో కీలక మార్పులు బ్యాంకింగ్ చట్టాల(సవరణ) చట్టం2025లో భాగంగా ఈ కొత్తనిబంధనలను ప్రవేశపెట్టారు.డిపాజిట్లకు నామినేషన్: ఖాతాదారులు తమకు నచ్చిన విధంగా నలుగురు నామినీలకు ఒకేసారి లేదా ఒకరి తర్వాత మరొకరికి ప్రయోజనం అందేలా ఎంచుకోవచ్చు.సేఫ్టీ లాకర్లు: బ్యాంకుల్లోని సేఫ్ కస్టడీ వస్తువులకు, సేఫ్టీ లాకర్లకు మాత్రం ఒకరి తర్వాత మరొకరు అనే పద్ధతిలోనే నామినేషన్ చేసుకునేందుకు అనుమతి ఉంటుంది.వాటా నిర్దేశం:నలుగురు నామినీలను ఎంచుకున్నప్పుడు,ఎవరికి ఎంత వాటా (శాతం)చెందాలో కూడా ఖాతాదారులే ముందుగా నిర్దేశించవచ్చు. అయితే, మొత్తంవాటాలన్నీ కలిపి100 శాతానికి సమానంగా ఉండాలి.పారదర్శకత,అమలు ఈ నిర్ణయం వల్ల భవిష్యత్తులో క్లెయిమ్ సెటిల్‌మెంట్లు చాలా సులభంగా,పారదర్శకంగా పూర్తవుతాయని ప్రభుత్వంభావిస్తోంది.డిపాజిటర్ల ప్రయోజనాలను కాపాడటం, కస్టమర్లకు సౌకర్యాన్ని పెంచడమే లక్ష్యంగా ఈ మార్పులు చేశారు. బ్యాంకింగ్ చట్టాల సవరణ చట్టంలోని సెక్షన్లు 10,11,12,13.నవంబర్ 1 నుంచి అమల్లోకి వస్తాయని కేంద్ర ప్రభుత్వం నోటిఫై చేసింది.ఈ నిబంధనలను అన్ని బ్యాంకుల్లో ఒకే విధంగా అమలు చేయడానికి అవసరమైన బ్యాంకింగ్ కంపెనీల (నామినేషన్) నిబంధనలు 2025 మరియు సంబంధిత ఫారాలను త్వరలోనే విడుదల చేయనున్నారు.

## అయోధ్య రామాలయా దర్శన వేళలో మార్పులు

అయోధ్య రామమందిర దర్శన సమయాల్లో మార్పులు: అయోధ్య: భక్తుల సౌకర్యార్థం అయోధ్య శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ ఆలయ దర్శన సమయాల్లో మార్పులు చేసింది.శీతాకాలం ప్రారంభమవడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ట్రస్ట్ ప్రకటించింది.కొత్త దర్శన సమయాలు గురువారం నుంచే అమల్లోకి వచ్చినట్లు తెలిపింది.ఈ మార్పుల ప్రకారం దర్శన వ్యవధిని గంట తగ్గించారు.కొత్త దర్శన సమయాలు ఇలా ఉన్నాయి.మంగళ హారతి-తెల్లవారుజామున 4:00 గంటలకు,శృంగార్ హారతి-ఉదయం 6:30గంటలకు,భక్తుల ప్రవేశం ప్రారంభం-ఉదయం 7:00 గంటలకు,భోగ హారతి-మధ్యాహ్నం 12:00 గంటలకు,ఆలయతలుపులుమూసివేత-12:30 నుండి 1:00 గంటల వరకు,దర్శనం తిరిగి ప్రారంభం-మధ్యాహ్నం 1:00 గంటలకు,దర్శన ముగింపు సమయం-రాత్రి 9:30 గంటలకు,అనంతరం శయన హారతి నిర్వహిస్తారు.భక్తుల ప్రవేశానికి కొత్త నియమాలు గతంలో ఉదయం6:30 గంటలకు ఆలయద్వారాలు తెరుస్తుండగా,ఇప్పుడు మార్పుల ప్రకారం 7:00 గంటల నుండి మాత్రమే ప్రవేశం కల్పించనున్నారు. బిర్లా ధర్మశాల ముందు గేటువద్ద ఉదయం8:30 గంటలకుప్రవేశం మూసివేయబడుతుంది. సెక్యూరిటీ గేట్ డీ1 ద్వారా ఉదయం 9 గంటల తర్వాతప్రవేశం ఉండదని ట్రస్ట్‌స్పష్టంచేసింది.శీతాకాలషెడ్యూల్‌భక్తులసౌకర్యంకోసంశ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ తెలిపిన ప్రకారం,వాతావరణ పరిస్థితులు,భక్తుల రద్దీ,భద్రతా అంశాలను పరిగణనలోకి తీసుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది.భక్తులు కొత్త సమయాలను పాటించాలని,సకాలంలో ఆలయానికి రావాలని విజ్ఞప్తి చేసింది.



## సీఎం అభ్యర్థిగా తేజస్వీ.. అధికారికంగా ప్రకటించిన గెహ్లాట్!



**న్యూఢిల్లీ,అక్టోబర్23:** మహాగఠ్‌బంధన్ సీఎంఅభ్యర్థిగా తేజస్వీ.అధికారాబోయేబీహార్ అసెంబ్లీ ఎన్నికలవేళ కీలక పరిణామంచోటు చేసుకుంది.మహాఘట్బంధన్ ముఖ్యమంత్రి అభ్యర్థిగా ఆర్జేడీ నాయకుడు తేజస్వి యాదవ్ ను ప్రకటించారు.ఈ విషయాన్ని కాంగ్రెస్ నాయకుడు అశోక్ గెహ్లాట్ మీడియా సమావేశంలో ప్రకటించారు.ఇక ఉప ముఖ్యమంత్రి అభ్యర్థిగా వికాస్‌షీల్ ఇన్సాన్ పార్టీ (విఐపి) చీఫ్ ముఖేష్ సహానీని ప్రకటించారు.బీహార్ ప్రజలు మార్పుకు సిద్ధంగా వున్నారు బీహార్ ప్రజలు మార్పుకు సిద్ధంగా ఉన్నారని, నితీష్ కుమార్‌ను బీజేపీ మళ్లీ ముఖ్యమంత్రిని చేయదని అశోక్ గెహ్లాట్ అన్నారు. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి మాత్రమే కాకుండా బీహార్‌ను పునర్నిర్మించడానికి మహాఘట్‌బంధన్ కలిసి వచ్చిందని తేజస్వి యాదవ్ అన్నారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున్ ఖర్గే, ప్రియాంక గాంధీ మద్దతు ఇచ్చినందుకు ఆయన వారికి కృతజ్ఞతలు తెలిపారు. బీహార్ అభివృద్ధి పట్ల ఎన్డీఏకు స్పష్టమైన దృక్పథం లేదని తేజస్వి యాదవ్ ఆరోపించారు, ఈ కూటమి భారత కూటమి ఎన్నికల వాగ్దానాలను కాపీ చేస్తోందని ఆరోపించారు.కనిపించని రాహుల్ గాంధీ ఫోటో మరోవైపు ఈ ప్రెస్ కాన్ఫరెన్స్ పోస్టర్లలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఫోటో కనిపించకపోవడం విమర్శలకు దారి తీసింది. పోస్టర్లపై తేజస్వి యాదవ్ ఫోటో మాత్రమే ఉంది. కాగా బీహార్‌లోని 242 సీట్లలో ఆర్జేడీ 143 సీట్లలో పోటీ చేస్తోంది. కాంగ్రెస్ 61 సీట్లలో, సీపీఐ ఎంఎల్ 20 సీట్లలో పోటీ చేస్తోంది. బీహార్‌లో నవంబర్ 6, నవంబర్ 11 తేదీలలో రెండు దశల పోలింగ్ జరగనుంది, నవంబర్ 14న కౌంటింగ్ జరగనుంది. 2020 అసెంబ్లీ ఎన్నికల్లో, ఆర్జేడీ 144 సీట్లలో పోటీ చేసి 75 గెలుచుకుంది, కాంగ్రెస్ 70 సీట్లలో పోటీ చేసి 19 మాత్రమే గెలుచుకుంది.వచ్చిన వ్యక్తి రాజకీయాల్లోనూ రాణించడంపై ప్రశంసలు కురుస్తున్నాయి.